క్లుప్తంగా

టీబీ యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపు



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

ధర్మారం: మండలంలోని కమ్మరిఖాన్‌పేట గ్రామంలో నేషనల్ టీబీ ఎలిమినేషన్ కార్యక్రమంలో భాగంగా మేడారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో టీబీ యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వారాలకు మించి దగ్గు ఉన్న వారి నుంచి తెమడ శాంపిల్స్ సేకరించారు. వైద్యాధికారి అనుదీప్ మాట్లాడుతూ మండలాన్ని టీబీ రహిత మండలంగా మార్చాలనే లక్ష్యంతో యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. వైద్యాధికారి గౌతమ్, హెచ్‌ఈవో కల్లెం రాజారెడ్డి, సూపర్‌వైజర్ తిరుపతి పాల్గొన్నారు.

మంథనిలో ఆరోగ్య పరీక్షల శిబిరం



శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ శైలజ

మంథని: మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్మికశాఖ, సీఎస్సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం మంగళవారం నిర్వహించారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ శిబిరాన్ని ప్రారంభించారు. సహాయ కార్మిక అధి కారి హేమలత, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి, జూనియర్ అసిస్టెంట్ నరేశ్, సీఎస్సీ జిల్లా ఇన్‌చార్జి బాస్కర తిరుపతి, నాయకులు పుల్లయ్య, సుధాకర్, రామ్ నారాయణ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పట్టని మంత్రి కేటీఆర్



బహిరంగ లేఖను చూపిస్తున్న జనక్‌ప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): గోదావరిఖని సింగరేణి ప్రాంతంలో నిర్వహించిన తెలంగాణ నవనిర్మాణ సభలో మంత్రి కేటీఆర్ సింగరేణి కార్మికుల సమస్యలపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్ కాలనీలోని ప్రెస్ భవన్‌లో మాట్లాడారు. 2017లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు, వాగ్దానాలపై స్పందించకుండా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం బాధాకరమన్నారు. రామగుండం ప్రజాకార్మికుల సమస్యలపై మంత్రి కేటీఆర్‌కు బహిరంగా లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ అక్బర్‌అలీ, ధర్మపురి, వికాష్‌కుమార్, శ్రీనివాస్, పోచయ్య, సదానందం, జగన్మోహన్, సాగర్, మహేష్ పాల్గొన్నారు.

రక్షణ చర్యలు విస్మరిస్తున్న అధికారులు

గోదావరిఖని(రామగుండం): సింగరేణిలో రక్షణ చర్యలు విస్మరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్జీ–1 ఏరియా జీడీకే–2వ గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. సేఫ్టీ ట్రైపార్టెడ్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. బొగ్గు గనుల్లో రక్షణ చర్యలు మెరుగు పర్చాలని కోరుతూ ఈనెల 21, 22 తేదీల్లో ధన్‌బాద్‌లోని డీజీఎంఎస్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు ఆకుల హరిణ్, పెంచాల వెంకటస్వామి, మాదాసు రవీందర్, సాయవేణి సతీష్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

కమాన్‌పూర్(మంథని): సింగరేణి సంస్థలో జూనియర్ అసిస్టెంట్ పాత్ర చాలా కీలకమని, అందరూ క్రమ శిక్షణతో విధులు నిర్వర్తించాలని ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్జీ–3 పరిధి సెంటనరీకాలనీలోని ఎంవీటీసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇండక్షన్ ట్రెనింగ్ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. సింగరేణిలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 14 మందికి ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లోని గనులు, విభాగాల్లో పోస్టింగ్‌లు తీసుకున్న వారికి వివిధ అంశాలపై ట్రెనింగ్ ఇస్తున్నారు. ఎంవీటీసీ మేనేజర్ హబీబాబు, డీవైపీఎం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

‘మూడోవంతెన’కు మోక్షమెన్నడు?

- పొత్కపల్లి మానేరులో ప్రారంభంకాని నిర్మాణ పనులు
- ఐదేళ్ల క్రితం కేంద్రం అనుమతించినా.. కార్యరూపం దాల్చని వైనం
- పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ జిల్లాల ప్రయాణికులకు వారధి
- నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల పథకంలో నిధులు మంజూరు



పొత్కపల్లి మానేరులో వంతెన నిర్మించాల్సిన ప్రదేశం ఇదే

ఓదెల: మండలంలోని పొత్కపల్లి మానేరుపైన మూడోవంతెన నిర్మాణానికి ఐదేళ్లక్రితం కేంద్ర ప్రభుత్వం అనుమతించినా పనులు ప్రారంభం కాలేదు. దీంతో ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం పొత్కపల్లి మానేరు నుంచి అవతలి వైపునకు మూడోవంతెన నిర్మాణానికి రూ.25కోట్లు మంజూరు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం మానేరులో గుంపుల వద్ద, వేగురుపల్లె వద్ద రెండోవంతెన పూర్తయి రాకపోకలు జరుగుతుండగా పొత్కపల్లిలో మాత్రం పనులు ప్రారంభం కాలేదు.

ప్రజల ఎదురుచూపులు..

పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రయాణికుల సౌకర్యార్థం ఈ వంతెన నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ప్రతిపాదనలతో పాటు నిధులు మంజూరు చేసింది. పొత్కపల్లి మానేరు నుంచి అవతలి వైపు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లె మీదుగా మూడోవంతెన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ప్రస్తుతం గుంపుల రామభద్రవంతెన, వేగురుపల్లె వంతెన మీదుగా కాకుండా పొత్కపల్లి వంతెన మీదుగా మూడు జిల్లాలకు సులువుగా ఉంటుందని మూడుజిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మానేరులో వంతెన కోసం ఉన్నతాధికారులు చాలారోజుల క్రితం సర్వే చేసినా.. ఆదిలోనే కార్యరూపం దాల్చలేదని ఈప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రవాణా సులువు అవుతుంది

పొత్కపల్లి వంతెన నిర్మాణం పూర్తయితే మంచిర్యాల, బెల్లంపల్లి, గోదావరిఖని సింగరేణి కార్మికులతో పాటు ప్రయాణికులకు వందకిలోమీటర్ల ప్రయాణం ఆదా అవుతుంది. పెద్దపల్లి జిల్లా నుంచి వ్యాపారస్తులు జమ్మికుంట, హుజూరాబాద్, వరంగల్, హన్మకొండకు వెళ్తుంటారు. ప్రస్తుతం పొత్కపల్లి మానేరు మూడోవంతెన పూర్తయితే సరుకుల రవాణా సులువు అవుతుందని వ్యాపారస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని వంతెన నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం



పొత్కపల్లి వాగుపై మూడోవంతెన పూర్తయితే వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా ప్రజలు వేగురుపల్లె, గుంపుల మీదుగా ప్రయాణం చేస్తున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ సాకారం అవుతుంది. – కావటి రాజు, రైతుసమితి అధ్యక్షుడు, పొత్కపల్లి

ప్రయాణం సులువు అవుతుంది



పొత్కపల్లి మానేరులో వంతెన నిర్మాణం పూర్తయితే ప్రయాణం సులువు అవుతుంది. ప్రస్తుతం వేగురుపల్లె, గుంపుల మీదుగా వెళ్లాల్సి వస్తోంది. వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. – మ్యాడగోని, మల్లేశంగౌడ్, మడక

పనులు ప్రారంభించాలి



మానేరులో మూడోవంతెన నిర్మాణంతో పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు వారధిగా మారుతుంది. వంతెన నిర్మాణం చాలారోజుల నుంచి ప్రచారం జరుగుతున్నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. ఉన్నతాధికారులు పనులు ప్రారంభమయ్యేలా చూడాలి. – పాకాల సంపత్‌రెడ్డి, ఉపసర్పంచ్, కొలనూర్

మంథనిలో మరిన్ని అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ

మంథని: మంథని మున్సిపల్ పట్టణ ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ తెలిపారు. కాగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో గల హనుమాన్ నగర్‌లో నూతన బోర్ వేయించడానికి సమావేశంలో తీర్మానించినట్లు చెప్పారు. మున్సిపల్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.1000 వేతనం పెంచేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే బస్టాండ్ వెనుక నిర్మాణంలో ఉన్న మహిళా భవన్‌కు సావిత్రిబాయి పూలేగా నామకరణం చేయనున్నట్లు పేర్కొన్నారు. వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

మంథనిలో రెండు రోజులుగా ఈదురుగాలులతో కురుస్తున్న వర్షానికి నష్టపోయిన బాధితులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ పరామర్శించారు. ఇంటి పైకప్పు పడిపోయి నష్టపోయిన వారికి సాయం అందేలా చూడాలని తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి



నిరసన దీక్షలో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

మంథని: నియోజకవర్గంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లకు బిల్లులు రాకపోవడంతో చాలా మంది ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కేంద్రం నుంచి నిధులు సమకూరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధ ఉన్నా వెంటనే పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేక మంది సర్పంచ్‌లు సొంత డబ్బులు వెచ్చించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశారన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, బీఎస్‌ఏ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలువేరు సతీశ్, మండల ఇన్‌చార్జి తోట మధూకర్, పట్టణశాఖ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, ప్రధాన కార్యదర్శి సబ్బని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శుల విధులు అధికారులకు అప్పగింత

కమాన్‌పూర్: కమాన్‌పూర్, రామగిరి మండలంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు అటకం కలగకూడదని కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులతో రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో పంచాయతీల బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్‌పూర్ ఎంపీవో శేషయ్యసూరికి కమాన్‌పూర్, సిద్దిపల్లె, గుండారం, సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణకు పేరపల్లి, గొల్లపల్లె, జూనియర్ అసిస్టెంట్ సుజాతకు జూలపల్లి, పర్మినెంట్ పెంచికల్‌పేట కార్యదర్శి ఆనందచారికి రొంపికుంట, నాగారం ఇన్‌చార్జిలుగా నియమించినట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు.

రామగిరి మండలంలో..

ఎంపీవో భాస్కర్‌కు పన్నూర్, పేద్దంపేట, బుధవారంపేట, కార్యదర్శి కె.శ్రీధర్‌కు ఆదివారంపేట, రాజాపూర్, లద్నాపూర్, కార్యదర్శి పి.పోశంకు ముస్త్యాల, సుందిల్ల, కల్వచర్ల, కార్యదర్శి పి.శ్రీనివాస్‌కు లొంకకేసారం, వెంకట్రావ్‌పల్లె, బేగంపేట కార్యదర్శి రాంమోహన్‌కు చందనాపూర్, జల్లారం, సీనియర్ అసిస్టెంట్ రవికి నాగేపల్లి, జూనియర్ అసిసెంట్లు కవితకు రత్నాపూర్, హరీఫ్‌కు నవాబ్‌పేట ఇంచార్జి పంచాయతీ కార్యదర్శులుగా నియమించినట్లు ఎంపీడీవో రమేశ్ పేర్కొన్నారు.

తుదిశ్వాస వరకూ ప్రజలకు సేవచేస్తా



కప్ అందజేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని: ఈప్రాంత ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, తుదిశ్వాస వరకు ప్రజలకు సేవచేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని తెలిపేందుకే రామగుండం నవనిర్మాణసభ నిర్వహించామన్నారు. ఇండస్ట్రియల్, ఐటీ పార్కు రెండు నెలల్లోగా మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆర్డీవో కార్యాలయం మంజూరు చేయాలని, రామగుండంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, పాలిటెక్నిక్, మైనింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, కొన్ని ప్రాంతాలు ముంపునకు గురికాకుండా కరకట్ట నిర్మించాలని కోరినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.వంద కోట్లు కేటాయించాలని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు పెంట రాజేశ్, ఇంజపురి పులేందర్, బాల రాజ్‌కుమార్, బదావత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

గోదావరిఖని: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 122 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు పెంట రాజేశ్, దొంత శ్రీనివాస్, బాల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఆటల్లో గెలుపు, ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గత నెల 24 నుంచి 15 రోజుల పాటు ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో భారత్ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నమెంట్ క్రికెట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. దేశవ్యాప్తంగా 16టీమ్‌లు పోటీల్లో పాల్గొన్నాయి. నాగపూర్, భారత్ జాగృతి క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మంగళవారం ఫైనల్ జరిగింది. నాగ్‌పూర్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 146 పరుగులు చేయగా భారత్ జాగృతి జట్టు 16 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసి విజేతగా నిలిచింది. విజేత టీమ్‌కు కప్‌తో పాటు రూ.1.5లక్షలు, రన్నర్ టీమ్‌కు రూ.లక్ష నగదు అందజేశారు. రామగుండం డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్, కార్పొరేటర్ శంకర్ నాయక్, భారత్ జాగృతి రాష్ట్ర కార్యదర్శి కందెం సురేశ్, నాయకులు సదయ్య, కుమార్ పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ గనిని ఎందుకు ప్రకటించలేదు?



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే అండర్‌గ్రౌండ్ గనిని ఎందుకు ప్రకటించలేదని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళిస్వామి ప్రశ్నించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి జీడీకే–5 ఓసీపీ ఏర్పాటు చేసి కాలుష్యమయంగా మార్చారని ఆరోపించారు. ఐటీపార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభిస్తామని చెప్పి ఈప్రాంత యువతను మోసం చేశారన్నారు. సింగరేణి గని ప్రయివేట్ పరం విషయంలో బీఆర్ఎస్, బీజేపీ రెండూ తోడు దొంగలే అని దుయ్యబట్టారు. సమావేశంలో నాయకులు పెద్దెల్లి ప్రకాశ్, గట్టు రమేశ్, ముస్తఫా, యుగేందర్, గాదెం విజయ, తిప్పారపు శ్రీనివాస్, చుక్కల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల నియంత్రణ



అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్

పెద్దపల్లిరూరల్: అప్రమత్తంగా ఉంటే అకస్మాత్తుగా జరిగే అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చని అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం అగ్ని ప్రమాదాలను నియంత్రించే పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినట్లు గమనించిన వెంటనే అందుబాటులో ఉన్న పరికరాలతో మంటలు అదుపు చేసే విధానాన్ని వివరించారు. సిబ్బంది సిరాజుద్దీన్, చంద్రయ్య, శ్రావణ్‌కుమార్, నరేందర్ ఉన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్నపేట గ్రామాల్లో మంగళవారం కంటివెలుగు వైద్యశిబిరాన్ని జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి ప్రారంభించారు. సర్పంచ్‌లు బండారి త్రివేణి, మేకల మల్లేశ్ తదితరులు ఉన్నారు.

క్రైం వార్తలు

✦ వడదెబ్బతో మహిళా కూలీ మృతి

కాల్వశ్రీరాంపూర్: వ్యవసాయ పనులకు వెళ్లిన మహిళా కూలీ వడదెబ్బకు గురై మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల వివరాలు కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన పాల లక్ష్మి(55) ఉదయం కూలీ పనులకు వెళ్లింది. వడదెబ్బతో అస్వస్థతకు గురైంది. దీంతో కుటుంబ సభ్యులు కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. లక్ష్మి మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతురాలికి భర్త పోచయ్య, కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

✦ పాముకాటుకు ఉపాధిహామీ కూలీ..

పాలకుర్తి: మండలంలోని వేంనూర్ గ్రామానికి చెందిన బాకి జయ(38) అనే ఉపాధి హామీ కూలీ మంగళవారం పాముకాటుకు గురై మృతిచెందింది. స్థానికులు, పోలీసుల వివరాలు.. జయ గ్రామస్తులతో కలిసి రోజువారీ లాగే గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లింది. పనులు నిర్వహిస్తున్న సమయంలో జయను పాము కాటువేసింది. గమనించిన తోటికూలీలు 108 వాహనానికి సమాచారం అందించారు. వాహనంలో కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే జయ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్త శ్రీనివాస్, పిల్లలు శ్రావణ్, అలేఖ్య ఉన్నారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్‌నగర్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. కాగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. దహన సంస్కారాలకు రూ.5వేలు అందజేశారు. ప్రభుత్వపరంగా జయ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

✦ పిడుగుపాటుకు ఎద్దు, మేకలు..

ఓదెల: మండలంలోని పొత్కపల్లి, గొల్లపల్లె గ్రామాల్లో మంగళవారం పిడుగుపాటుకు శనిగరపు శంకర్ అనే రైతుకు చెందిన ఎద్దు మృతిచెందింది. నల్లగాశ రాజయ్య, కన్నెవేన మొండయ్యకు చెందిన ఆరు మేకలు మృతిచెందాయి. అకస్మాత్తుగా ఈదురుగాలుల వర్షంతో పాటు పిడుగుపడటంతో పంటచేన్లోని ఎద్దు, మేకలు అక్కడికక్కడే మృతిచెందాయి. ఈ ఘటనలో మొత్తం రూ.1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు.

వాటర్ ఫ్రిజ్ బహూకరణ

కోల్‌సిటీ: రామగుండం ప్రభుత్వ జనరల్ (జీజీహెచ్) ఆస్పత్రికి స్థానిక గౌతమినగర్‌కు చెందిన రాంపెల్లి మురళీధరశర్మ, విశ్వేశ్వరి దంపతులు మంగళవారం వాటర్ ఫ్రిజ్ బహూకరించారు. తమ తండ్రి రాంపెల్లి రాజేశ్వరశర్మ జ్ఞాపకార్థం వాటర్ ఫ్రిజ్ అందజేసినట్లు తెలిపారు. ఆర్ఎంవో డాక్టర్ తిరుమలేశ, నర్సింగ్ సూపరింటెండెంట్లు వసంత, లీన, సౌందర్య, హెడ్ నర్స్ విజయలక్ష్మి, ఫార్మసీ సంధ్యతోపాటు అన్వర్, కృష్ణ, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని స్టేషన్‌రోడ్డులో గల శ్రీరామభక్త అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, కౌన్సిలర్లు మల్లయ్య, సంపత్, సుభాష్‌రావు, నాయకులు సారయ్యగౌడ్, మస్రత్, కొమ్ము శ్రీనివాస్ సంతోష్ పాల్గొన్నారు.

✦ చలివేంద్రం ప్రారంభం

సుల్తానాబాద్: పట్టణంలో పోలీస్‌స్టేషన్ ఎదురుగా మంగళవారం వాసవి వనిత క్లీన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చలివేంద్రాన్ని ఎస్సై వినీత ప్రారంభించారు. డిస్ట్రిక్ట్ 107 రీజియన్ చైర్‌పర్సన్ ఎల్లంకి రాజన్న చేతుల మీదుగా సోడా బండి శ్రీనివాస్‌కు గొడుగు అందజేశారు. జోన్ చైర్‌పర్సన్ బాదం వాణి, అల్లంకి లింగమూర్తి, అధ్యక్షురాలు యాంసాని రమాదేవి, ప్రధాన కార్యదర్శి కొమరవెళ్లి వసుధ, కోశాధికారి సుమ, దాత రాధిక సతీశ్, క్లబ్ సభ్యులు సుమతి, రమాదేవి, వెంకటలక్ష్మి, సరిత, మనోజ్ఞ, లత, మంజుల, అంజన్న, రాజు, కిషన్, రాజేశం, నాగరాజు, రామదాసు ఉన్నారు.

✦ ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండలంలోని తేలుకుంటకు చెందిన నిరుపేద శ్రీకాంత్ సోదరి అనూష కొంతకాలంగా పేగు కాన్సర్‌తో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఇబ్బంది పడుతోంది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ స్పందించి బాలికకు రూ.10వేలు అందజేశారు. సర్పంచ్ పద్మశ్యాం, ఉపసర్పంచ్ నర్సింగం, నారాయణ, కనుకయ్య, రవీందర్‌రెడ్డి, రాజయ్య ఉన్నారు.

✦ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన కూచన వినోద్‌కు రూ.60వేలు, పోలుదాసరి సురేశ్‌కు రూ.24వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. కాగా మంగళవారం ఎంపీపీ రాసకొండ లక్ష్మి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, నాయకులు కొయ్యడ రవి, రాసకొండ రవి, కొండి అనిల్, పులిపాక రాయలింగు, తొగరి నర్సయ్య, తాళ్ల సత్యనారాయణ, కుమార్ పాల్గొన్నారు.

✦ ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకం

కమాన్‌పూర్: రామగిరి మండలం రత్నాపూర్ శివారులోని రామగిరి ఖిల్లాపై ఉన్న క్షేత్రపాలకుడు ఆంజేయస్వామికి మంగళవారం అర్చకులు గోవర్ధనగిరి వేణు మనోహర ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం చేసి సింధూర పూజ చేశారు.

‘ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే గుడిసెలు ఎందుకున్నాయి’



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా మంథని మండలం ధర్మారం గ్రామంలో 500 ఇళ్లు నిర్మించినట్లు గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు గ్రామంలో గుడిలు ఎలా ఉన్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు కొండ రవీందర్ ప్రశ్నించారు. గ్రామంలో మంగళవారం వారు పర్యటించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఇళ్లు మంజూరు చేయిస్తే ఇంకా డబుల్‌బెడ్రూం ఇళ్ల కోసం పేదలు ఎందుకు ఎదురుచూస్తున్నారని ప్రశ్నించారు. సర్పంచ్ బుద్దార్థి రవి, నాయకులు అంబీరు బాపు, ముత్యాల లింగయ్య, రాజయ్య, తిరుపతి, సమ్మయ్య ఉన్నారు.

మమ్మల్నెందుకు అరెస్ట్ చేయాలి?

గోదావరిఖని: బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ పెట్టుకుంటే మమ్మల్నెందుకు అరెస్ట్ చేస్తారని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేశ్ ప్రశ్నించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒక మంత్రి ఈ ఏరియాకి రావాలంటే ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయాల్సిందేనా అని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలన్నారు. నాయకులు కొయ్యడ శివరాం, అల్లెపు తిరుపతి, గాజుల రమేశ్, అఖిల్‌వర్మ, కుమారస్వామి పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



పెద్దాపూర్‌లో హనుమాన్ శోభాయాత్ర

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్ గ్రామంలో హనుమాన్ మాలధారణ స్వాములు శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీరాజరాజేశ్వర స్వామి అలయంలో భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. పెద్దాపూర్ హనుమాన్ భక్త మండలి సభ్యులు సీపెల్లి గోపాలకృష్ణ, మద్దెల నరేశ్, చంద్రమౌళి, జూలపల్లిలో సర్పంచ్ నర్సింహయాదవ్, మేర శ్రీనివాస్, బైరి సతీశ్, హరీశ్ పాల్గొన్నారు.